ఆర్‌పిసిడి. ఆర్ఎఫ్. డైరెక్టివ్ 5516/07.38.01/2005-06

## ప్రత్యేకంగా కొన్ని సంస్థలు/ఆర్గనైజేషన్ల పేరిట బ్యాంకు ఖాతాలను ప్రారంభించడం

బ్యాంకింగ్ రెగ్యులేషన్ యాక్ట్,1949 (సహకార సంఘాలకు వర్తింప జేయబడేవి) సెక్షన్లు 21 మరియు 35-ఎ ప్రకారం నిర్ధారింపబడిన అధికారాలను అమలు చేయడానికి, మరియు రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియాచే సవరించబడి జారీ చేయబడిన ఆర్‌పిసిడి.నం.ఆర్ఎఫ్. డైరెక్టివ్. బిసి.29/07.38.01/2000-01 తేది అక్టోబర్ 17, 2000లో నిర్దేశించిన మేరకు ఈ చర్యలకు సంబంధించి, రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా తృపిచెంది, అవసరమైన ప్రజాహిత చర్యగా భావించినట్లయితే, పై పేర్కొన్న నిర్దేశంలోని పేరాగ్రాఫ్ 5 యొక్క క్లాజు (ii)(జి)లో తెలియచేసిన విధంగా ఈ దిగువ పేర్కొన్న అంశాలు ప్రత్యామ్నాయంగా తక్షణమే అమలు చేయబడతాయి.

ప్రభుత్వ విభాగాలు/సంస్థలు/ఏజెన్సీలు, కేంద్ర ప్రభుత్వాలు, రాష్ట్ర ప్రభుత్వాల సౌజన్యంతో వివిధ కార్యక్రమాలు/పథకాలను నిర్వహించే నిమిత్తం విడుదల చేయబడిన గ్రాంట్లు, సబ్సిడీలకు సంబంధించి, సంబంధిత కేంద్ర/రాష్ట్ర ప్రభుత్వంచే జారీ చేయబడిన, అధీకృత ధ్రువీకరణ పత్రాన్ని చూపిన తరువాత మాత్రమే ఆయా విభాగాలు/సంస్థలు/ఏజెన్సీల పేరిట సేవింగ్స్ బ్యాంకు ఖాతాలను ప్రారంభించడానికి బ్యాంకులను అనుమతించడమవుతుంది.

డైరెక్టివ్ ఆర్‌పిసిడి నం. ఆర్ఎఫ్.డైరెక్టివ్.బిసి. 53/డి.1-87/88, తేది: నవంబరు 2, 1987 లోని అన్ని అంశాలలో ఎటువంటి మార్పు ఉండదు.

(వి.ఎస్. దాస్)

ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్